# క్రైస్తవుడు మరియు పౌరహక్కుల ప్రభుత్వము

## The Christian and Civil Government

**పాఠ్యోద్దేశము :** ప్రభుత్వ అధికారమంతయు దేవుని చేత స్థాపించబడినదని తెలియ చేయుట; కాబట్టి, మంచి చేసే వారికి అది భయానికి కారణంగా ఉండదు.

**లేఖనములు :** రోమా 13:1-7; 1 పేతురు 2:13-17; అపొ. కార్య. 4:18-20.

పదనిర్వచనములు :

1. శక్తి (గ్రీకు-ఎక్సూసియా, exousia). ఆధిక్యత, అధికారము, ఒకటి, రెండు మరియు మూడు వచనాలలో ఒకే పదము వాడబడింది.
2. పన్ను (ఫోరోస్, phoros). కప్పము, భారము, ఈ పదమే లూకా 20:22లో వాడబడింది.
3. సుంకము (టెలోస్, telos). పన్ను, మత్తయి 17:25లో ఇలానే వాడబడింది.
4. భయము (ఫోబిస్, phobis). భీతి.
5. ఘనత (టైమ్, time). బరువు, గౌరవము.

## పాఠము

పరిపక్వతకు వెళ్లే దారిలో ఉన్న ఒక మైలురాయి ఏమిటంటే మానవాళికి అంత ఎక్కువ శక్తి లేదని అర్థం చేసుకోవడమే. "ఆదామునందు" ఉన్న మనుష్యుడు ఈ వాస్తవాన్ని అంగీకరించడానికి ముందుకు రాడు. కొంతమంది అంగీకరిస్తారు, మరియు భయాన్ని అధిగమించడానికి ఇది ఒక మూలంగా మారుతుంది. మానవాళి అతడు గాని ఆమె గాని జయించలేని వాటికి భయపడతారు. ఈ లోకంలో శక్తిని సంపాదించ డానికి మహిమతో కంటే ఎక్కువ భద్రతతో కష్టపడవలసియుంటుంది. శక్తులన్నియు మనుష్యుని అధీనమందు ఉన్నప్పుడు అతడు భద్రతగా భావిస్తాడు. ఇది జరుగనేరదు; కాబట్టి, అతడు కష్టపడటం కొనసాగిస్తాడు, లేదా అతడు భయంలో మునిగిపోతాడు.

ఖచ్చితమైన నియంత్రణలో ఉండటానికి ఒకటి తరువాత ఒకటిగా వచ్చే ఒక పరిష్కారమున్నది. అదేమిటంటే నియంత్రణలో ఉండే ఒక మంచి స్నేహితుడ్ని కలిగి యుండటమే. క్రైస్తవుడు తన భద్రతను కనుగొనే చోట ఈ ఒకటి తర్వాత ఒకటిగా వచ్చే పరిష్కారముంటుంది. దేవుని అధికారము తప్ప మరేవిధమైన అధికారము లేదని క్రైస్తవులు నమ్ముతారు. మనం సర్వోన్నతుని నియమాలను మానవ రాజ్యంలో నమ్ముతాము (దానియేలు 4:17). ఈ లోకంలోని శక్తులను నియంత్రించడానికి మనకు శక్తిలేదని మనం గుర్తించాము; అయిననూ, మన తండ్రి ఖచ్చితమైన నియంత్రణలో ఉన్నాడు. మానవాళికి సంబంధించిన అధికారమంతటిని దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తునకు ఇచ్చాడని మనం గ్రహిస్తాము (ఎఫెసీ. 1:21). ఆయన "సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవుడు" (1 తిమోతి 1:17). ఈ వాస్తవాన్ని మనం అంగీకరించనంత వరకు, మనం తప్పకుండా మన ప్రభుత్వానికి భయపడతాము. భయమనేది ఒక అనారోగ్యకరమైన ఉద్రేకము. ఇది ప్రజల యొక్క సంతోషాన్ని వారి నుండి దొంగిలిస్తుంది. అధికారమంతయు దేవునిదని మనం ఎప్పుడైతే నమ్ముతామో, అప్పుడు మన ప్రభుత్వము అనుసరించదగిన విధానములో ఉన్నదని అంగీకరించునట్లు అది మనల్ని చేస్తుంది.

*సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు. మత్తయి 5:5.*

సాత్వికపు వైఖరి లేదా తగ్గింపు వైఖరి అనేది ఒక సంతోషకరమైన వ్యక్తి యొక్క ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరియైయున్నది. ప్రతిఫలంగా, మన సంతోషము అనేది మన ప్రభుత్వం పట్లనున్న మన వైఖరిలో లోతుగా చేరియుంటుంది. ఇది నగర ప్రభుత్వమును మొదలుకొని కేంద్ర ప్రభుత్వము వరకు సమస్తాన్ని కలిగియుంటుంది. ప్రభుత్వ అధికారములు దేవునిచేత స్థాపించబడియున్నాయని మనం అంగీకరించి నప్పుడు, మనం క్రైస్తవులుగా, అవి మన మంచికేనని తెలుసుకొంటాము. దేవుడ్ని ప్రేమించువారి మేలుకోసం సమస్తమును ఆయన జరిగించునని మనకు తెలుసు (రోమా 8:28). ఇది ప్రభుత్వం పట్లనున్న భయమనే అనారోగ్యకర ఉద్రేకాన్ని తొలగి స్తుంది. మనం భయాన్ని తగ్గింపుతో భర్తీ చేస్తాము, అదే ఆరోగ్యకరమైన ఉద్రేకము.

ఒక చర్చిలో సాధారణంగా వచ్చే ప్రశ్న ఇలా ఉంటుంది, "అవినీతిమయమైన ప్రభుత్వమును గూర్చి ఏమిటి?" "మంచిప్రభుత్వాల్ని మాత్రమే మనం గౌరవించాలన్నది దేవుని ఉద్దేశం కాదా?" మన దేశంలో విధేయులైయుండాలని దేవుడు ఆశిస్తున్నాడు. మనుష్యులచేత నిర్వహించబడుచున్న ప్రభుత్వాలు అన్యాయమైనవని దేవుడు సంపూర్తిగా తెలుసుకొనియున్నాడు. ఇందువలననే సంఘవిషయాలు సంఘము చేతనే కుదర్చబడాలని ఆయన కోరుతున్నాడు.

*మీలోఒకనికి మరియొకని మీద వ్యాజ్యెమున్నప్పుడు వాడు పరిశుద్ధుల యెదుట గాక అనీతిమంతుల యెదుట వ్యాజ్యెమాడుటకు తెగించుచున్నాడా? 1 కొరింథీ. 6:1.*

ప్రభుత్వాలు అనీతిమంతమైనవనే వాస్తవానికి బదులు, వాటిని ఈ లోకంలో క్రమంగా నిర్వహించడానికి దేవుని జ్ఞానము అవసరము. అవి లోకంలో "ఆదాము నందు"న్న మనుష్యుని కొరకు మరియు "క్రీస్తు"లో ఆదామునందున్న మనుష్యుని కొరకు సమానమైన శ్రేయస్సుతో పనిచేస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులందరు అనీతిపరు లైనప్పటికినీ, వారింకా తమ స్థానాలను జీవితాలను కాపాడుకొనుటకై నియమాలను ప్రవేశపెడుతూ ఉండటం మీరు చూస్తారు. వారు తమ సంపదను అతిక్రమంగా పొందియుండవచ్చు; అయిననూ, వారు తమ స్వంత సంపదను కాపాడుకోటానికి నియమాలను ప్రవేశపెడతారు. ఒక ఉద్యోగి హంతకుడైనప్పటికినీ హత్యను అను మతించే చట్టాన్ని అతడు ప్రవేశపెట్టడు. ఈ రకంగా అందరి మంచి కోసం పనిచేసే నియమాలను ఆజ్ఞాపించి నిర్వహించునట్లు అనీతిమంతులైన ప్రజలను దేవుడు ఎలా వాడుకొంటున్నాడో మనం చూస్తున్నాము.

నియమము ఏమిటంటే "ప్రభుత్వము చేయువారు చెడ్డకార్యములకే గాని మంచి కార్యములకు భయంకరులు కారు" (రోమా 13:3). మనుష్యుల చట్టాలు దేవుని చట్టాలకు విరుద్ధంగా నుండటమే నియమానికి మినహాయింపు.

*అందుకు పేతురును అపొస్తలులును-మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా.*

*అపొ. కార్య. 5:29.*

పరిపాలించే అధికారులు మంచి కోసం సేవ చేయునట్లు దేవునిచేత నియమించ బడ్డారు. మన జీవితాల నుండి దేవుణ్ని తొలగించుటకు వారు నియమింపబడలేదు ఎందుకంటే వారు దానిని గుర్తించినా గుర్తించకపోయినా, మన మంచి కోసం వారు మనకు దేవుని సేవకులుగా నియమించబడ్డారు. అలాగే వారు ఈ లోకంలో చెడును జరిగించే వారిపై దేవుని ఉగ్రతను ఆయన కోపాన్ని కూడా తీసుకొచ్చేవారై యున్నారు.

*కాబట్టి ఆగ్రహభయమును బట్టి మాత్రము కాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట ఆవశ్యకము.*

*రోమా 13:5.*

మానవాళి సామాన్యంగా చట్టానికి విధేయులైనవారు. మనం చట్టము యొక్క ఉగ్రతకు భయపడతాము. చట్టానికి విధేయత చూపిస్తూ మరియు అధికార స్థానంలో ఉన్నవారికి ఘనత నివ్వడానికి ఒక క్రైస్తవుడు రెండవ కారణాన్ని కలిగియున్నాడు. మనం మన మనస్సాక్షిపై నింద వేయబడటాన్ని ఇష్టపడము. నింద దేవునితో గల మన సహవాసాన్ని తొలగించి అది మన మహిమనుండి మనల్ని దొంగిలిస్తుంది. గనుక మనల్ని సంతోషము లేనివారుగా మారుస్తుంది. దేవుని నీతికి దాసునిగా నుండుటలో విఫలమవ్వడాన్ని బట్టి వచ్చే ఫలితమే నింద. ఇది మన పవిత్రతకు భంగము. ఎందుకటే పరిపాలించే అధికారులు దేవుని సేవకుల కంటే తక్కువవారేమీ కాదని మనం గుర్తించాము, మనం ఒక స్పష్టమైన మనస్సాక్షిని కలిగియుండు నిమిత్తము వారికి సేవ చేస్తాము.

"ఆగ్రహ భయమును బట్టి" మరియు "మనస్సాక్షిని బట్టి" అనే వాటి మధ్య ఉన్న తేడా ఇదే: ఆగ్రహమును బట్టి విధేయత చూపించే వ్యక్తి తన చెడుతో క్రమక్రమంగా ఎదుగుతాడు; అంటే ఒకవేళ అతడు లేక ఆమె న్యాయాధికారి చేత పట్టుబడకపోతే. మనస్సాక్షిని బట్టి విధేయత చూపే క్రైస్తవుడు ఒకవేళ పోలీసు చూడకపోయినా జీవ నియమాన్ని మనం అతిక్రమించిన ప్రతిసారీ పట్టుబడతాము. మన మనస్సాక్షి దేవుని నీతిని ప్రతిబింబిస్తుంది. మన మనస్సాక్షితో పాటు కలిసి పనిచేస్తున్నప్పుడు మనం దేవుని విధానంలో పనులను చేయనప్పుడు మన ఆలోచనలు మనల్ని ఖండిస్తాయి (రోమా 2:14, 15).

ప్రభుత్వ అధికారులను మరియు వారి కార్యక్రమాలను నిర్వహించడానికి డబ్బు అవసరం. వారు పన్నులు మరియు సుంకాలను విధించి డబ్బు వసూలు చేస్తారు. ప్రభుత్వ ఆగ్రహమును బట్టి మరియు మనస్సాక్షిని బట్టి ఒక క్రైస్తవుడు ప్రభుత్వాన్ని మోసగించడు. కడపటిది మునుపటి కంటె మరింత శిక్షను తెస్తుంది. స్వచ్ఛమైన మనస్సాక్షితో జీవితాన్ని జీవించడము చాలా అద్భుతమైనది. మన మనస్సాక్షిపై నింద ఉంటే దేవునికుమారునిగా వృద్ధిచెందడం అసాధ్యము. గుర్తుంచుకొనుము, కేవలం యేసురక్తము మాత్రమే మన మనస్సాక్షిలో ఉన్న నిందను తొలగించి కడుగుతుంది (హెబ్రీ.9:13, 14). మనం పరిపాలించే అధికారులను అగౌరవపరచినప్పుడు మరియు మనం పన్నుకట్టే బిల్లులపై మోసం చేసినప్పుడు, సిలువపై యేసు మన కోసం చేసిన దానంతటిని వ్యర్థపరుస్తున్నాము.

పరిపాలించే అధికారులకు విధేయతలో మనం జీవిస్తుండగా క్రైస్తవులమైన మనచేత దేవుని చిత్తము మంచిదియు, అనుకూలమైనదియు మరియు సంపూర్ణమైన దని ఋజువు చేయబడుతుంది.

*ఏలయనగా మీరిట్లు యుక్త ప్రవర్తనగలవారై, అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరుమూయుట దేవుని చిత్తము. స్వతంత్రులైయుండియు దుష్టత్వమును కప్పి పెట్టుటకు మీ స్వాతంత్ర్యమును వినియోగపరచక, దేవునికి దాసులమని లోబడియుండుడి. అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి.* *1 పేతురు 2:15-17.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. ప్రజలు శక్తిని ఎందుకు కోరుకుంటారు?
2. ఏ పరిస్థితిలోనైనా నియంత్రణలో ఉండటానికి తరువాతి చక్కటి విషయము ఏమిటి?
3. మనం గనుక పరిపాలించే అధికారులు దేవుని నియంత్రణ క్రింద ఉన్నారని నమ్మకపోతే వారిపట్ల మన ఉద్రేకము ఏమైయుంటుంది?
4. మన పౌరహక్కుల ప్రభుత్వము దేవునిచేత నియమించబడిందనే వాస్తవాన్ని మనం స్వీకరించినప్పుడు,మనం కనుపరచవలసిన వైఖరి ఏమిటి?
5. 1 కొరింథీ. 6:1ని వివరించుము.
6. నీతిమంతులకు సేవ చేయునట్లు అనీతిమంతులైన ప్రభుత్వ అధికారులను దేవుడు ఎలా వాడుకొనగలడు?
7. పరిపాలించే అధికారులకు లోబడుటలో ఉండే నియమానికి మినహాయింపు ఏమిటి?
8. క్రైస్తవుడు ఎన్నడూ చట్టాన్ని అతిక్రమించకుండా ఉండగలిగేది ఎలా పనిచేస్తుంది?
9. మానవాళి సామాన్యంగా చట్టానికి విధేయులై ఎందుకుంటారు?
10. ఒక క్రైస్తవుడు తన పన్ను విధులను మోసగించినప్పుడు ఉండే ఇబ్బందులు ఏమిటి?